# విధి నిర్ణయం

ఎదురుగ్గా సోఫాలో కూచుని, తాంబూలం నములుతూ ఒక్కొక్క ఆకునూ చీల్చుతున్న రమవేపు తదేకదృష్టితో చూస్తున్నాడు విశ్వం. సన్నగా తెల్లగా, పొడుగ్గావున్న ఆవేళ్ళ కదలికకు ముగ్ధుడైపోతున్నాడు. పక్కనుండి అతనిచేతి కందిస్తూ తనవేపే చూస్తున్న భర్తనుచూచి నవ్వుతూ "ఏమిటలా చూస్తున్నారు" అంది రమ.

"నీ అందాన్ని" విశ్వంకూడా నవ్వాడు.

మాట మారుస్తూ "అన్నట్లు ఎల్లుండేనామీ ఢిల్లీ ప్రయాణం...మళ్ళీ ఎప్పుడు తిరిగి రావటం?" తాంబూలపు పళ్లేన్ని పక్కన పెట్టూ అంది రమ.

"ఆ...ఓ నాలుగురోజులు పడుతుందేమో—ఏంఒంటరిగా వుండలేవా?" విశ్వం సన్నగా నవ్వాడు.

"చిక్కుచిక్కుమంటూ గడపాలి ఆ నాలుగురోజులూ" తోదక చేతిలో చీల్చిన తొడిమను గిల్లుతోంది రమ.

విశ్వం అలాగే ఆమెను చూస్తూ వుండిపోయాడు. ఉన్నట్టుండి "పోనీ నువ్వూ రాకూడదూ నాతోబాటు...ఢిల్లీ చూసొద్దాం సరదాగా!" ఆమె అభిప్రాయంకోసం ముఖంలోకి చూచాడు విశ్వం.

పవని నిర్మల ప్రభావతి

తలవని తలంపుగా వచ్చిన ఈ ప్రశ్నకు సమాధానం ఏమివ్వాలో అర్థంకాలేదు రమకు...మనసులో యేదో హాలాహలం రేగింది 'ఢిల్లీ' అనగానే. దాని తాలూకు విషజ్వాల బయటికి రాకుండా అణుచుకోటానికి విశ్వప్రయత్నం చేస్తోందామె.

సోఫాలోంచి లేచి ఆమె భుజాలమీద చేతులుంచుతూ..."ఏం వెడదామా?" అన్నాడు విశ్వం.

అతని ముఖంలో ప్రస్ఫుటంగా ప్రతిఫలించే ఉత్సాహాన్ని చూస్తుంటే-దాన్ని భంగపరిచే సాహసం రాలేదు రమకు.

"మరెక్కడ దిగుదాం?" అర్థరహితంగా అడిగిందా ప్రశ్న.

విశ్వం గలగల నవ్వాడు.

"ఢిల్లీలో హోటళ్లన్నీ ఈ మధ్య ఎత్తేశారా అమ్మాయ్?...కాకున్నా ఎక్కడో ఏమిటి మీపిన్నికూతురూ, నీచెల్లెలూఅయిన ఇందిరాదేవీ—నాకు ప్రాణస్నేహితుడూ, తోడల్లుడూ అయిన మధూ అక్కడేవున్నారుగా. వాళ్ళింట్లో దిగుదాం. దాదాపు మూడేళ్లుగావస్తుంది మధుగాణ్ణి చూసి..." విశ్వం రమపక్కన సోఫాలోకూచున్నాడు.

'ఊఁ' అంది ముక్తసరిగా.

"...భగ్నప్రేమికుణ్ణంటూ సన్యాసుల్లో కలసిపోతానని ఒక పేగోల వాడాముస్య—ముక్కుకు తాడేసి లాక్కొచ్చి మీ ఇందిరనిచ్చి ముడేయించింది భవదీయుడే..." విశ్వం గర్వంగా చెప్పుకుపోతున్నాడు.

'...ఆ భగ్నప్రేమలూ...బంధలూ ఇప్పుడెలాపోయాయో చూడాలి,"

అచేతనంగా వివర్ణమైన ముఖంతో తనకేసి చూస్తున్న రమను చూచి తక్కున ఆగాడు విశ్వం. "అదేమిటి అలా అయిపోయావ్?" చటుక్కున తనను తాచే సంబాళించుకుంటూ "ఉహూఁ ఏంలేదు. నిద్రొస్తోంది" రమ చివాలున లేచింది. ఆమె హృదయమెంగుకో బరువెక్కిపోయింది.

విశ్వంకూడా లేస్తూ 'అన్నట్లు మనక్కావలసిన సామానంతా రేపు సర్దిపెడ్తావ్ కదూ?...నేను వాడికో వైరిస్తాను మనం వస్తున్నట్లు" అన్నాడు.


"అలాగే!" పడకవేపు నడిచింది భారంగా.

పడుకున్న కాస్సేపట్లోనే విశ్వం గాఢనిద్రలో మునిగిపోయాడు. ఎవలేని హృదయవేదనతో పక్కమీద అటూ ఇటూ దొర్లుతుంది రమ. ఏమిటో, ఊహించినకొద్దీ భయం పుట్టోంది. భగవంతుడు తనను పరీక్షించడానికిగాను ఈ ఢిల్లీ ప్రయాణమనే ఉపద్రవమొకటి కల్పించలేదుగదా? తప్పించుకోడానికి వీలుగాని సంకట పరిస్థితి ఎదురైందేమిటి? అందులోనూ మధూ వాళ్ళింట్లో దిగాలి...మధు అనగానే మనస్సు వెనక్కు వెనక్కు పరుగెత్తింది...ఓనాడు తప్పకుండా అతన్నే వివాహం చేసుకుంటానని కలలు కన్నది తాను...అన్నీ విధి క్రూరచరణాల క్రింద విధ్వంసమైపోయాయి. విశ్వానికి తనకి వివాహమైంది. కొంతవరకూ అది తనఅదృష్టమనే అనుకోవాలి... విశ్వం—మధు...ఈ ఇద్దరూ ప్రాణస్నేహితులనీ తెలుసు.

## జయ భారతి!

ఎందుల కీ కన్నీళ్లు
ఎదలు పొంగి పరవళ్లు?
కరిగిపోని ఒక చరిత్ర-!
గతమెందుకు తలపోత
ఎన్ని బ్రతుకుభారాలకు
ఎన్నిటి మమకారాలకు
తరతరాల గాథలలో
నరనరాల బాధలలో
పొరలివహించింది నేటి
ఉరవడి నీ కలంలోన!
నీ మధురాశ్రువు లన్ని
నీ మది పరవళ్లన్ని
గత చరిత్ర పండిందని
కమ్మని ఫల మిచ్చిందని-
గతం తలచుకొని తరించు-
వర్తమాన ముద్ధరించు-
భావిపథ-లో భారత
ప్రణవశ్రుతి నవధరించు,
అద్వైతం అందుకొన్న
అగ్రజులను దూషించకు-
ప్రగతిపేరు చెప్పకొనే
సుగతులనే భూషించకు-
ఇది ఎన్నికలల పంట
కదనమ్ముల జయఘంట!
జీవితకాలాల విలువ
భావిఫలమ్ముల మధురిమ!
ఎందు కిపుడు నీలోనీ
కెందుకులే విచారణ-
స్వతంత్ర కవితాగీతిక
యతి ప్రాసలకు పూరణ-
హృదయంలో ఆధ్యాత్మిక
దీపశిఖలు వెలిగించు
సంస్కారానికి నీలో
ఆస్కారం కలిగించు.

— శుభశ్రీ



ఒక్కపాడి అతనికి తలికందిస్తూ తనవైపే చూస్తున్న భర్తనుచూచి నవ్వుతూ
"ఏమిటలా చూస్తున్నారు" అంది రమ.

వారిద్దరూ తనహృదయానికి అత్యంత సన్నిహితంగానూ వచ్చారు. కాని ఇద్దరిలో ఎంతో అంతరం వుంది. గలుక్కున కోప్పడటం, ఆవేశంగా మాట్లాడ్డం, చురుకుతనం, పశ్చాత్తాపపడటం లాంటి గుణాల కలయికతో, రంగురంగుల ఇంద్రధనుస్సులాంటి మనిషి మధు. ప్రశాంతత, ఓర్పు, గంభీరతలాంటి గుణాలు మూర్తీభవించిన వ్యక్తి విశ్వం. మధు దగ్గర భాగ్యని వుంటే తెలియని పరవశత్వం కలిగేది. విశ్వం ఎదురుగా వుంటే అర్థంకాని హాయి హృదయం అనుభవిస్తుంది. మధు దగ్గరుంటే ప్రపంచంలోని అన్ని విషయాలూ తేటతెల్లమైనట్లనిపించేది. విశ్వం కళ్ళలోకి చూస్తే తెలుసుకోవలసిన నిగూఢ రహస్యాలెన్నో ఇంకా వున్నాయనిపిస్తుంది. ఛీ.. ఛీ ఏమిటీ ఆలోచనా.. తాను మానసంభోగానే భావంతోటే మధు వున్నాడు. ఎలా అతనికి నచ్చచెప్పటం. తన ఒళ్లోంచి త్యాన్ని దాటుకోడం తనవల్ల అవుతుందా? అతను సాయపడతాడా? అయినా మధు నమ్ముతాడా? అసలు మధు దాన్ని ధ్యానికి వెళ్ళగానే ఏం చేస్తాడుంగా అని మనస్సులా వికలమై పోతుందా! కాని తప్పించుకునే మార్గమేమీ లేదు. తనకు పెళ్ళయిన ఈ రెండేళ్ళలోనూ ఇలాంటి జటిల సమస్య ఏదీ ఎదురు కాలేదు... అంగుళంలో నీమా కొంత వరకు బాగును మరిచిపోయి విశ్వాన్ని భర్తగా ప్రేమించటం చేస్తోంది... అంగుళంలో ఏగా వలితవ్వుదని తనకు తెలుసు. కాని ఆ విలిత భర్త అయ్యే మార్గాన్ని తను చూస్తుంటే అనుకోకుండా ఈ ఉపద్రవమేమిటి?.

కిటికీలోంచి ఒక్కసారి విసురుగా కొట్టిన గాలి తాకుతూ ఆలోచనన్నీ చెల్లాచెదరుగా ఎగిరిపోయాయి. తిన్నగా వెళ్ళి కిటికీ రెక్కలు మూసివస్తూ దాకలా టేబిల్ మీద మాతపుస్తకాన్ని పొలగాను చూచి చకితురాలైంది. మనోవేదనలో విశ్వానికి పాలు అందివ్వటం మర్చిపోయినందుకు తనను తాను నిందించుకుంటూ విశ్వం మంచం దగ్గరకు వచ్చిందామె. కాని ప్రశాంతంగా నిద్రపోతున్న భర్త భావాన్ని చూస్తూ ఓ రెండు నిముషాలు అలాగే నిలబడి, లేపటానికి మనస్కరించక తిన్నగా వెళ్ళి కళ్ళు మూసుకుని పక్కమీద వాలిపోయింది.

టెలిగ్రాం కవరును చేతిలో పట్టుకుని దీర్ఘాలోచనలో మునిగిపోయాడు మధు. మెల్లగా టేబుల్ మీద ఖాళీ ప్లేటు చేతికి తీసుకుని, కాఫీ కప్పు అక్కడవుంచి వెనక్కు తిరిగింది ఇందిర. మౌనంగా టెలిగ్రాం మీది నుంచి దృష్టి మళ్ళించి అడుగులో అడుగేసుకుంటూ వెళ్తున్న ఇందిరమీదకు దృష్టి మరల్చాడు మధు. అప్రయత్నంగా అతని దృష్టి అలాగే నిల్చిపోయింది. రోజూలాగే ఈ రోజూ వుంది.. మరి ప్రత్యేకత లేదు కానీ... ఏదో మార్పు కన్పించిందామెలో. చాలా నీరసంగా వున్నట్లు అనిపిస్తోందా సన్నటి ఆకృతి చూసే ఎందుకో ఏమో! కాఫీ కప్పు చేతికి తీసుకున్నాడు. మళ్ళీ టెలిగ్రాం కవరు మీద చూపులు నిలిచిపోయాయి. ఏమిటీ విపరీతం? హృదయంలో ఆరాగారిపోతున్న అగ్నిని మళ్ళీ ప్రజ్వలింప చెయ్యటానికోసమేనా రమ ఇప్పుడొస్తే, ఆ మనిషి వేషాన్ని ఎలా చూడాలి? రమ చెయ్యి పట్టుకుని విశ్వం వస్తుంటే అసూయ్యత్వం లేకుండా ఎలా తప్పుకోవాలి? ఒక సామాన్య ప్రాణాన్నే హింసిందు. మధో చెప్పు ప్రాణం




రెమి హాస్య నాటకం—ప్రతి శుక్రవారం రేడియో సిలోన్—41.72 మీటర్ల మీద సా॥ 6-30 నుండి 6-45 గం॥ల వరకు వినండి.

# విధి నిర్ణయం

కంటే ఎక్కువగా ప్రేమించిన రమ! ఇద్దరూ సన్నిహితులే! కానీ ఆ ఇద్దరి సాన్నిధ్యంలో తను వుండలేడేమో! ఇదంతా రమ పన్నాగం కాదు కదా? క్షమాపణ కోరుకుందామనే, సాకుతో ప్రయాణమై రావటం లేదు కదా? ఏమో... ఆడవాళ్ళు ఎంతకైనా తెగుదురు...హూ! విధి నిర్ణయం మరోలా జరిగిపోయి ఇందిర శారీరకంగా తనకు సహచారిణి అయింది... ఊహించలేని విషయాలు కూడా ఒక్కొక్కప్పుడు నిజమై ఊరుకుంటాయి మానవ జీవితంలో! ఎక్కడి ఇందిర...ఎక్కడి రమ... ఇద్దరిలో ఎంతో భేదం...ఇద్దరినడుమా పెద్ద అగాధం..స్నిగ్ధ సుకుమార కోమలత్వాన్ని నింపుకున్న మొగ్గ రమ. సహజ సౌందర్య శోభిత కుసుమం ఇందిర. నీళ్ళలో రాయిపడ్డప్పటి తరంగాల అందం రమది. ప్రశాంతమైన నీటిలో గంభీర నిశ్చలత్వం ఇందిరది. రమ సాన్నిధ్యంలో సంబరాల్లోని రకపు పొంగూ ఉద్వేత్తుగా నురుగులు క్రక్కుతుంది. ఇందిర ఎదుట అదే రక్తం ప్రశాంతంగా ప్రవహిస్తుంది..ఏమిటీ వర్ణన ఈరోజు! లోకందృష్టిలో తానూ ఓ గృహస్థు... ఇందిర ఓ గృహిణి: కాని ఇందిరలో రమను తాను చూడలేడు. హృదయమంతా ఇందిర విషయంలో ఖాళీగా నేవుంది...బహుశా అది ఈ జన్మకు పూర్తి కాదేమో!

ఠంగున అరగంట కొట్టి తన పని తాను చూచుకుంటోంది గడియారం. ఉలిక్కిపడి వాచ్ కేసి చూసుకుని ఏటు ఏదో స్ఫురించినటయి పెద్దగా కేక పెట్టాడు మధు "ఇందిరా...ఇందిరా!" అంటూ:

తుఫాను గాలికి సుకుమార లతలా కంపించిపోయింది ఇందిర.

ఒంట్లోని శక్తి అంతా కూడగట్టుకు వచ్చి టేబిల్ కు కాస్త దూరంలో నుంచుంది.


టెలిగ్రాం కాగితాన్ని ఆమె చేతికిస్తూ రేపు ఉదయం పదిగంటలు మెయిల్ కు మీ రమక్కయ్యా, విశ్వం వస్తున్నారట," సూటిగా అతని ముఖంలోకి చూసి ఉంటే, అతని పెదవులు వణికిపోవడం బహుశా ఇందిర గమనించేదేమో!

మళ్లీ పక్కనున్న కాగితాలు సర్దుకోడం మొదలెట్టిన మధును చూచి తనను పిలిచిన పని అయిపోయిందని గ్రహించి కుదుటబడ్డ గుండెతో గబగబ ఇవతలికొచ్చేసింది ఇందిర. అత్యంత ఆత్మీయులు రేపు తన దగ్గరకి రాబోతున్నారనే సంగతి తెలియగానే ఆమెలో ఇన్నాళ్లుగా అణగారి వున్న ఆవేదన బయటికి పొంగిపోయింది. గబగబ పేడ

**PAKCO** పాకో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును



* బాస్క్ ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు

మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు:

Grams: "LAMP" **K. S. SHIVJI & CO.,** (Estd. 1903)

Phone: 3617 పోస్టు బాక్స నెం. 5, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1.

మొహంమీద పరుగెత్తింది. గదిలో కూచుని కిటికీ ఊచలను పట్టుకుని, చుక్కానిలేని పడవ లాగా తన జీవితగమనాన్ని, తలుచుకుని హృదయంలోని బరువు దిగిపోయేంత వరకూ ఏడ్చిందామె! భర్త ముభావానికి—అనాదర ణకు కారణం కొంతవరకూ ఇతరులవల్ల తెలుసు కోగలిగినా—'ఇది నిజమేనా?' అనిగానీ, 'మీకిది న్యాయమేనా' అనిగానీ నిలబెట్టి అడిగే ధైర్యం తనకు లేదు. అందం, తెలివి, చదువు, పెద్ద ఉద్యోగం అన్నీ వున్న తనభర్తకు, స్త్రీలందరూ కోరే హృదయం లేదా? ఈ వింత ప్రకృతి మనిషితో వుం టున్న తను లోకం దృష్టిలో మహా అదృష్ట వంతురాలు!

"బాబుగారు భోజనంచేసి వెళ్ళారమ్మా!" వంటావిడమాటలకు ఉలిక్కిపడి...ముఖం ఆమెకు కనపడకుండా పక్కకుతిరిగి "వస్తున్నా పదండి" అంటూ దరదరా కిందికి దిగి వెళ్ళిపోయిందామె!

డ్రెస్ చేసుకుంటూ ఆలోచిస్తున్న మధుకు తక్కున ఏదో స్ఫురించి, ఒక్కసారిగా ఓ ఆనందరేఖ అతని ముఖంమీద పరుగెత్తింది.

గది గుమ్మందగ్గర నుంచునివున్న ఇందిర నుద్దేశించి..."చూడు ఇందిరా! సాయం త్రం ఆఫీసు నుంచి ఇంటికిరాను. అటు నుంచి అటే వైజాగ్ వెళ్తాను. ఓ నాలుగు రోజులు పడుతుంది వచ్చేసరికి. స్టేషన్‌కు మన ఖాజాను వెంటబెట్టుకు వెళ్ళగలవా?"

ఇందిర ఆశ్చర్యపోయింది. ఏమిటిది? వాళ్ళొస్తున్నారని తెలిసీ కూడా ఇలా...

ధైర్యాన్నంతా కూడబెట్టుకుని "అక్కయ్యావాళ్ళు వస్తున్నారుగదా..."

ఇందిరమాట సగంలో వుండగానే,

"తెలుసు...కానీ తప్పనిసరిగా వెళ్ళాలి! ఎంత సున్నితంగా చెప్పినా అతని కంఠ స్వరంలోని కాఠిన్యతదాచి, కంఠం పట్టుకు పోయింది ఇందిరకు మరో క్షణం నిముషంలో గేటుదాటి పోతున్న కారును చూస్తూ పాలి పోయిన ముఖంతో అలాగే నిల్చుండి పోయింది స్థాణువులా!

* * *

స్టేషన్లో తమను రిసీవ్ చెయ్యడానికొచ్చిన ఇందిరను చూచి విశ్వం నివ్వెరపోయాడు. తను ప్రాణం కొంతవరకు కుదుట, బడింది కానీ వేగంగా కొట్టుకుంటున్న గుండె మాత్రం ఇంకా అల్లాగే దడదడలాడ్తోంది.

"అవసరమైన పనిమీద తప్పనిసరిగా వెళ్ళా ల్సొచ్చింది!" అని మధు పూరికల్పిన సంగతి ఇందిర చెప్పినతర్వాత విశ్వానికి ఎక్కడలేని చిరాకూ పుట్టుకొచ్చింది. "వస్తున్నామని తెలిసీ వెళ్ళాడంటే వైరే చూపించుకోవడమే అన్నాడు, లేదమ్మా!" అన్నాడు వుండ బట్టలేక.

"మానేశాడు.. కానీ తప్పనిసరిగా.. !" ఇందిర నసిగింది.

మధు ఎందుకు వైజాగ్ వెళ్ళాడో రమకు



# వరలక్ష్మీ పూజ

(శుక్రవారం ఆగస్టు 14) — ఫోటో: ఎస్. రామకృష్ణ (మయూరం)

ఊహించడమేమంత కష్టంకాలేదు. తన ఎదుటపడకుండా తప్పించుకోటానికే అత నలా వెళ్ళాడు తామున్నంతే ఈ నాలుగు రోజులూ గుండావుంటే.. మరే అవాంతరాలూ లేకుండా గడిచిపోతే అంతేచాలు అనుకుంది రమ. కాపురానికి ఇంట్లో అడుగెట్టిం తర్వాత, ఫర్నిచరూ, పూజ్యమూ, పద్ధతులూ అన్నీ చూస్తుంటే ఇందిరకూడా తనలాగే ఎంతో అదృష్టవంతురాలనిపించింది రమకు మనుకూడా విధికి తప్పనిసరిగా తలఒగ్గి అన్ని బాధలూ మర్చిపోయి ఇందిరతో సంసార యాత్ర సాగిస్తున్నాడు. భగవంతుడి దయ వల్ల ఇందిరజీవితం సాఫీగా సాగిపోతోంది. అంతేచాలు, అనుకుందామె

* * *

ఈ మూడు నాలుగు రోజులూ విశ్వానికి మహాచిరాగ్గావుంది. ఇందిరా రమలను వెంట బెట్టుకుని ఊరంతా చూపొచ్చాడు కార్లో. కానీ పక్కన మధు లేకుండా కేవలం ఆడ వాళ్ళిద్దరిమధ్య తిరగటం ఎంతో కష్టంగా వుంది. ఎన్నో రోజుల తర్వాత 'ఏమేమిటో మాట్లాడుదాం...సరదాగా గడుపుదాం' అనుకున్న తననీ మధు ఇలా అన్యాయం చేస్తాడని తెలిసి క్షుభ్రంగా ఏ హోటల్లోనో దిగేవాడే కదా! మధుమీద అంతులేని ఆక్రో షం పుట్టుకొచ్చింది.



## సుఖజీవిత సేవ

భారత "సిద్ధ వైద్య మహిమ" మన దేశ సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము.

### "మేల్ మాయిల్ మందు"


ప్రపంచములో ప్రఖ్యాతి గాంచిన మేహ, మధురోగనివారిణి భయంకరమైన మేహ వ్యాధివల్ల కష్టపడువారలకు పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి మేహరోగ నివారణ మాత్ర, లేహ్యము.

**డా॥ కే. టి. కృష్ణమూర్తి ఆచారి & సన్సు,**

5/22, మేల్ మాయిల్. (P. O.) (N. A. Dt.) S. India.



మీకు నమ్మకమైన నీలగిరి తైలం కావాలంటే



కేమిల్ బ్రాండ్ వాడండి

అది కల్తీ లేనిది..



## చదవాలి - సుఖపడాలి!

దాంపత్య జీవితంలో బలహీనులయి, నాశనమయ్యేవారి నుద్ధరించుటకు ప్రముఖ డాక్టర్లు కనుగొన్న అనేక అమూల్య రహస్యాలు "జీవిత రహస్యాలు" అనే తెలుగు పుస్తకంలో వున్నాయి. స్వప్నస్ఖలనం ఇతర దురభ్యాసాలు చెడ్డవే అయినను, వాటివల్ల అందరూ అనుకొనే ప్రమాదాలు లేవని నిరూపించిన వివరాలు, ఒకవంతు వీర్యానికి 80 వంతుల రక్తం నష్టం అవుతుందనేది అబద్ధమని రుజువుచేసిన వివరాలు, బీజాలు హెచ్చుతగ్గులు, నొప్పులువల్ల బుడ్డ వరిబీజాలు రాకుండ తీసుకోవలసిన జాగ్రత్తలు, సుఖవ్యాధులు రాకుండాను, వస్తే పోగొట్టుకోవటానికి అనుభవమార్గాలు, శీఘ్రస్ఖలన కారణమున విచారించే వారి నుద్ధరించుటకు నవీనముగా కనుగొన్న వివిధ మార్గాలు, గర్భనిరోధ మార్గాలు మొదలయిన ఎన్నో అంగులో వున్నాయి. రచన: ఏ. యస్. మూర్తి, యం.ఏ. అనేక వందల అమూల్య విషయాలు తెలుసుకొని, మీ దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేసుకోవటానికి మీరు వెంటనే చదవవల్సిన పుస్తకం. వెల రూ. 3-50. పోస్టు ఖర్చులు ఉచితం. ఇవి క్రిందిచోట మాత్రమే దొరుకును. 'దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర'కు ఉత్తరం వ్రాస్తే వి. పి. పోస్టు ద్వారా మీకు ఈ పుస్తకం వెంటనే పంపబడును. త్వరగా వ్రాయండి.

SWASTIK


# విధినిర్ణయం

"రేపు వెళ్దాం రమా! నాకు శెలవు అయిపోయింది!" టిఫిన్ తెచ్చిపెట్టి వెళ్లిపోతున్న రమతో అన్నాడు విశ్వం.

ఏడున్న రమ దగ్గరగా వచ్చి నిలబడింది. మధు లేకపోవటం తన ప్రాణానికెంత హాయిగా వుందో, విశ్వానికెంత కష్టంగా వుందనే సంగతి ఆమెకు తెలియకపోలేదు. వచ్చిన రెండు రోజులదాకా భిగవంతు డిలాంటి వాతావరణాన్ని సృష్టించినందుకు ఎన్నో విధాల కృతజ్ఞత తెలుపుకుంది కానీ మధ్యాహ్నపు దృశ్యం మాటిమాటికీ కళ్ళ ముందు కనపడి మనసును గాయపరుస్తోంది. ఇందిర తన ఒళ్ళో వాలిపోయి హృదయ విదారకంగా ఏడుస్తూ మనోవేదనంతా వెళ్లబోసుకుంది. అది విన్న తర్వాత మధువిషయంలో తానూహించిందంతా అబద్ధమని తేలి మనస్సు క్షుభితం అయిపోయింది.

"నే చేసిన ఏ నేరానికి శిక్ష అక్కయ్యా ఇది...!" అన్న ఇందిరమాటలు చెవుల్లో ప్రతిధ్వనిస్తున్నాయ్! ఏమైనా కానీ మధును కలుసుకోవాలి. ఏనను మార్చాలి. పరోక్షంగా ఇందిరకు తాను చేసిన అన్యాయానికి ప్రతీకారంగా దాని జీవితం బాగు చేయాలి, అనే దృఢనిశ్చయానికొచ్చింది.

అందుకే విశ్వం వేపు తిరుగ్గా చూస్తూ "ఇందిర మరో నాలుగురోజులుండమంటోంది..!" అంటూ గొణిగింది.

విశ్వం భగ్గుమన్నాడు. "నాకు లీవ్ లేదని చెప్పటం లేదూ? కావలిస్తే నువ్వుండిరా ఓ పదిరోజులు. నేమాత్రం రేపే వెళ్లాలి!"

విశ్వానికి కోపం వచ్చిందని తెలిసీ కూడా దృఢంగా అందామె. "సరే! నేమాత్రం ఓ నాలుగురోజుల్లో వస్తాను!"

విశ్వం తలెత్తి చూచాడు. తనవేపు చూచే ధైర్యంలేక తలవంచుకు దోషిలా నిలబడ్డ రమను చూచి జాలేసింది. కోపాన్ని లోపలే అణచుకుంటూ "నీ ఇష్టం" అన్నాడు.

* * *

విశ్వం వెళ్ళిపోయిన రెండు రోజుల తర్వాత మధు వైజాగ్ నుంచి తిరిగొచ్చాడు. రాగానే ఇందిరతో "మీ అక్కగార్లు వాళ్ళు వెళ్ళిపోయారా ఇందిరా?" అన్నాడు. అతని కంఠస్వరంలో ఏదో సంతృప్తి వుంది. ఇందిర సమాధానం చెప్పేలోపుగానే రమ అక్కడికి రానే వచ్చింది.

"వారుమాత్రం వెళ్ళిపోయారు!"

మధు స్తబ్దుడైపోయాడు. రమను చూస్తూ అల్లాగే నిలాకుపోయాడు. తలవని తలంపుగా బోనులో చిక్కుకున్న సింహంలా గిజగిజ

లాడాను. గృహస్థాశ్రమంలో అడుగుపెట్టి, పైనబడ్డ బాధ్యతల బరువువల్ల కాబోలు శారీరకంగా చాలామార్పు వచ్చిందామెలో! ఇంతకు ముందామె కళ్ళల్లో ఏదో చిలిపితనం తొంగిచూసలాడేది. నిండుగా కప్పుకున్న పమిట చెంగుతో ...గంభీర కంఠస్వరం .. వెనకటి రమేనా ఈమనిషి అనిపించిందతనికి. అల్లాగే దృష్టి పృగించి తనకేసి చూస్తున్న మధు చూపుల్నుంచి పక్కకు తప్పుకుంటూ మెల్లిగా అందిరమ "అవసరమైన పనులుండి వెళ్లిపోయారు వారు!"

మధు తానుచేస్తున్న పొరపాటు గుర్తెచ్చుకుని, ఇందిర దృష్టిలో తాను దొంగై పోవడం ఇష్టంలేక, గొంతు పెగుల్చుకుని రమనుద్దేశించి అన్నాడు: "అయ్యో...వెళ్తాడనుకోలేదు...పోనీ నువ్వైనా వున్నావు ...బహుశా వాడికి బాగా కోపం వచ్చుంటుంది నామీద...!"

తడబడ్తూ, ముచ్చెమటలు పోస్తూ మాట్లాడ్తున్న మధు అవస్థచూచి జాలితో గబగబ అవతలికెళ్లి పోయింది రమ!

ఏమీ తెలీని ఇందిర, రమను వెంబడించింది.

* * *

సన్నగా తలుపుతట్టిన చప్పుడు విని ... ఆలోచనా వాహినికి అడ్డుకట్ట వేసి...గబగబ వెళ్లి తలుపుతీసి నిశ్చేష్టుడయాడు మధు.

"మెల్లగా లోపలికివస్తూ నీతో కాస్సేపు మాట్లాడుదామని వచ్చాను మధూ! అయిపోగానే వెళ్ళిపోతాను:"

ఆ షాక్ నుంచి మధు తేరుకోకముందే మంచానికి కొస్త దూరంలో వున్న కుర్చీలో పోయి కూర్చుని దృఢంగా అంది రమ. "ఈ సమయంలో నిన్నూ, నన్నూ, ఇలా చూస్తే ఎవరైనా...అందులోనూ ముఖ్యంగా ఇందిర ఏమనుకుంటుందోననే సందేహం నీలో వుంది కదూ మధూ! ఆ ప్రమాదమేమీ లేదులే... నిద్ర రాలేదంటుంటే స్లీపింగ్ టాబ్లెట్స్ రెండు ఇచ్చి నిద్రపుచ్చి మరీవచ్చాను...ఇక రేపు వుదయందాకా లేపినా లేవదు...ఇంకెవ్వరూ ఇంట్లో లేరు...సరేనా?" రమ అస్వాభావికంగా నవ్వింది.

మధుమనసు కొంత తేలికపడ్డా, ఏదో అర్థంకాని బాధ అతని హృదయంలో రేగింది. లైట్ వేసే ఉద్దేశ్యంతో స్విచ్ బోర్డుకేసి నడిచాడు.

"వద్దు మధూ ఎక్కువ లైట్ భరించలేను...!"

సన్నగా వెలుగుతూన్న ట్రాన్స్ ఫారమ్ బల్బు కాంతిలో మందంగా...తన జన్మహక్కు అన్నట్టుగా ఏలాటి సందేహమూ లేకుండా కూచుని వున్న ఆ ఉద్వేగపూరిత మూర్తిని చూస్తూ...ఆశ్చర్యంగా వచ్చి మంచంమీద కూచున్నాడు మధు. కొద్ది క్షణాలు ఇద్దరి నోటివెంట మాటలు రాలేదు. చివరకు ఆ భయంకర నిశ్శబ్దాన్ని చీలుస్తూ రమ అంది. "మధూ! నన్ను క్షమించమని అడగటానిక్కూడా నోరు రావటంలేదు నాకు. ఆనాడు, అంటే మన ఇద్దరి జీవిత గమనాల్ని మార్చివేసిన ఆనాటి పరిస్థితులు—నా నిస్సహాయస్థితి చెప్పినా, నువ్వు నమ్మవు...!" రమ పలుకగా, ఆవేదనా పూరిత నయనాలతో అతనివేపు చూచింది.

అతనేమీ తొణకలేదు. నిశ్చలంగా ఆమెవేపు చూస్తున్నాడు. దోషిలా తలవంచుకు మళ్ళీ మొదలెట్టింది రమ. "అమ్మా, నాన్నగారు విషంపట్టుకుని ఎదురుగా నిలబడ్డారు." అన్నయ్య మీ వంశంలో క్షయతో చనిపోయినవాళ్ళ లిస్టు చెపుతూ వచ్చాడు... దానికితోడు నీదగ్గర్నుంచి షుమారు రెండు నెలలుగా వుత్తరాలు రాలేదు..." రమ మాటలు మధ్యలోనే తుంచి హేళనగా,

"ఊఁ నువ్వూ ఓ పాయిజన్ బాటిల్ పుచ్చుకోలేకపోయావ్ ... మీ నాన్న డాక్టరే కదూ?"

అతని వ్యంగ్యపు మాటలకు ఉండేలు దెబ్బతిన్న పక్షిలా గిలగిలలాడింది.

"మధూ నువ్వూ అలాగే అంటున్నావా?" ఆక్రోశిస్తున్న ఆమె హృదయం ఒక్కసారిగా ఉద్రిక్తత చెంది ఠక్కున పక్కనున్న అతని చెయ్యి పట్టుకోబోయింది. పరిస్థితి ఊహించిన మధు తన చెయ్యి వెనక్కు లాక్కుంటూ కృత్రిమంగా నవ్వాడు.

"...మన మిప్పుడు పరాయివాళ్లం రమా! జ్ఞప్తికి తెచ్చుకో!"

అవమానంతో, ఆత్మాభిమానంతో, తాను చేసిన పిచ్చిపనికి నిందించుకుంటూ, వాటన్నిటి తాలూకు అగ్నిని లోపలే అణుచుకుని తలవంచుకుని అన్నదామె! "నిజంగా నే తాత్కాలికంగా మర్చిపోయాను మధూ! పోనీలే! నేనూ విషంపుచ్చుకుందామనే అనుకున్నాను కానీ, ఏనాడైనా సరే ఈజన్మలో నిన్ను చూచి క్షమాపణ వేడుకుందామనే ఆశతో ఆ పని చెయ్యలేదు... పెళ్లియింతర్వాత తెలిసింది...నాకు నీ దగ్గర్నుంచి ఉత్తరాలు రాని ఆరెన్నెల్లూ నువు టి. బి. హాస్పిటల్లో వున్నావని!" అందాకా పొగిలి పోతున్న ఆమెహృదయం బద్దలయిందా అనిపించింది మధుకు.

కుర్చీలో అల్లాగే వెనక్కువాలి ముఖాన పమిటె కప్పుకుని ఏడుపు ఆపుకోవాలని వ్యర్థ ప్రయత్నం చేస్తోంది.

ఏదో అర్థంకాని బాధతో ఆమెను నొప్పించాననే సంగతి గ్రహించి చప్పున మంచందిగి దగ్గరకు వచ్చాడు మధు... మెల్లిగా ముఖాని గుడ్డ తొలగించి, కన్నీళ్లు తుడుస్తూ బాధగా "చూడు రమా! మిథ్యాభిమానంతో నీ మనసు నొప్పించాను...ఏడవకు రమా! నే భరించలేను!" అతని కళ్ళు కూడా చెమ్మగిలటం నీళ్లునిండిన కళ్లతో చూచింది రమ. చప్పున సరిగా కూచుంటూ "నువ్వెలా మంచంమీద కూచో మధూ!" తానిందాక చేసిన పనికి నొచ్చుకుంటూ మెల్లగా వెళ్లి మంచంమీద కూచున్నాడు మధు.

"విశ్వం నిన్ను బాగా చూస్తున్నాడా రమా!" చాలాసేపు మౌనం తర్వాత లేని ఉత్సాహాన్ని తెచ్చుకుంటూ అడిగాడు మధు.


"ఆ! చాలా బాగా చూస్తారు...! అన్నట్టు మధూ విధికి బానిసలం మనం. ఇప్పుడు చేయగలిగిం దేమీలేదు. నే చేసిన నేరానికి వారెందుకు శిక్షనుభవించాలి. అందువల్లే వారినిగూడా నేనెంతగానో ప్రేమిస్తున్నాను!" రమ బరువుగా నిట్టూర్పు వదిలింది. రాతిబొమ్మలా ఆమెవేపే చూస్తున్నాడతను.


"నేనీరాత్రి ఇలా నీ దగ్గరకొచ్చింది ఎందుకో తెలుసా?"

"తెలియదు" అన్నాడు ఆశ్చర్యంగా మధు.

"విను మధూ! విధి నిర్ణయం ప్రకారం మనిద్దరి జీవితాలూ ఈ జన్మకు సమాంతర రేఖలుగానే నిలిచిపోయాయి. మనిద్దరమూ కూడా శారీరకంగా మరొకళ్ళతో జీవితంలో బంధింపబడ్డాము. కానీ ఆ ఆక్రోశంతో అవతలివాళ్ళ మనసుల్ని ఆక్రందింపచేసే... మన బ్రతుకు లెటూ బాగుపడవు...ఏమిటో మాట్లాడ్తున్నా ననుకుంటున్నావ గాదూ?" వక్కహాసం చేస్తూ "రచయిత్రివికదూ? కొస్త మామూలుభాష వాడుదూ నీ పుణ్యం వుంటుంది!" అన్నాడు మధు.

రమ గంభీరంగా ముఖంపెట్టి "నీకు తమాషాగానే వుంటాయ్ నా మాటలు... పోనీ నీయిష్టం. మొదట విను...ఒక్కసారి ఇందిరను పరకాయించి చూడు మధూ! ఎలావుందో! పెళ్లయిన ఈ సంవత్సరం రోజుల్లో అది ఏమానందం అనుభవించింది? ఎంతగా కుమిలిపోతోంది. అదిచేసినతప్పేమి చెప్పు? నీలో ఓ దురభిప్రాయం వుంది... ఆడవాళ్ళకు ఆడంబరాలకంటే మరేం అక్కర్లేదని...అందుకనే దాని విషయంలో అతిశ్రద్ధగా అన్నీ అమర్చి హృదయాన్ని ప్రేమనూ మాత్రం నీ దగ్గర పదిల పరచుకున్నావ్! మధూ మనస్ఫూర్తిగా నే కోరే కోరిక ఒక్కటే! ఇందిరను ప్రేమించు. ఏనాడైనా నీ ఆదరణా అనురాగమూ లభిస్తాయనే ఆశతో శూన్యంలో చేతులు చాపుకు కూచున్న ఇందిరకు నీహృదయానికి దగ్గరగా రాగల అవకాశాన్ని ఇవ్వు మధూ... దాని ఆనందంలో నువ్వూ సంతృప్తి చెందటం అభ్యాసం చేసుకో...ఇదే మధూ నేకోరేది...




మా హృదయపూర్వక స్వాతంత్ర్య
దినాభినందనలు

★

జయభారతం పేము ఫర్నిచరునే కొనండి.
వానిని నిపుణులైన పనివారలు క్రమమైన
సైజులలో తయారుచేసి ఎనామెల్ రంగులు
వేయుదురు.

ఉచిత కేటలాగుకు వ్రాయండి:

Sri Jayabharatham & Company, Madras-14.





# విధి నిర్ణయం

నీనుంచి వేరుచేసే శక్తి ఇదొక్కటే మధూ!" అందాకా ఉద్రిక్తంగా చెబుతున్న ఆమె కంఠం ఆర్ద్రమైపోయింది. కళ్ళనుంచి అశ్రుధారలు ప్రవాహం కట్టాయి:

సాటిస్త్రీకోసం ఆమెపడే ఆవేదనా, తన సుఖప్రేమను అణుచుకోవాలని చూసే ఆమె అభిమానమూ చూస్తూ మధు నివ్వెరపోయాడు. కంపించిపోతున్న రమ వేపు జాలిగా చూస్తూ బరువుగా "చూడు రమా! నిజంగా ఇదే కనుక నీకోరికైతే తప్పక నెరవేరుస్తాను...సరేనా?" అతని కంఠం పట్టుకుపోయింది.

అంతదుఃఖంలోనూ, చిరునవ్వునవ్వుతూ "నాకు తెలుసు మధూ... నేచెబితే నువ్వు కాదనవు...సరే వచ్చిన పని అయిపోయింది. నేరేపు వెళ్ళిపోతాను...వారెంతో అవస్థ పడుతుంటారు!"

"నిజంగా రేపే వెళ్ళిపోతావా రమా!" హృదయంలోని ఆవేశమేదో నరనరాల్లో నిండి చటుక్కున మంచం దిగి రెండడుగులు వేశాడు మధు.

ఒక్క ఉదుటున కుర్చీలోంచి లేచి గది గుమ్మందాకా వెళ్ళి నిల్చుని మధు వేపు చూస్తూ నిశ్చలంగా అంది రమ "ఈ రాత్రి మనిద్దరి జీవితాల్లో మరుపురాని రాత్రి...దీనిని మలినపరచాలని ప్రయత్నించకు మధూ! జీవిత గమనాలే మారుతున్నాయి మనవి ఈ రోజునుంచి...ఉద్రేకపడబోకు, విధి నిర్ణయించిన బాటల్లో...బాటసారుల్లా–స్నేహితుల్లా హాయిగా ముందుకు సాగిపోదాం... నాకిచ్చినమాట నిలబెట్టుకుంటావుకదూ...!" గబగబ సాగిపోతున్న ఆమె పదధ్వనులు వింటూ జడునిలా జీవచ్ఛవంలా కూర్చుండిపోయాడతడు మంచం మీద."

*   *   *


సిగ్నల్ ఇచ్చారు. ఇందిర, మధు కిందకు దిగారు. కంపార్టుమెంటులో రమ, దూరాన బెర్త్ మీద మరో యిద్దరు బెంగాలీ యువతులూ తప్ప మరెవ్వరూ లేరు.

"ఇదో ఈ లెటర్ మాత్రం విశ్వానికివ్వు రమా! వాడికి బాగా కోపమొచ్చి ఉంటుంది. అది పోగొట్టడానికి మా దంపతులం వస్తాంలే...!" మధు హుషారుగా ఇందిర వేపు చూశాడు.

భర్త ప్రవర్తనలో ఉదయం నుంచి అర్థం కాని మార్పును చూచి ఉక్కిరిబిక్కిరౌతున్న ఇందిర ఆ చూపును తట్టుకోలేక తలవంచుకుంది మౌనంగా ఆ మార్పును గమనిస్తున్న రమ మనసు తేలిక పడింది.

(54-వ పేజీ చూడండి)

# ఆరుద్ర గళ్ళనుడికట్టు 14.



## ఆధారాలు

### అడ్డము

1. మనిషి మొదటి సగోష్ఠ దీర్ఘం తీస్తే మేధావి అవుతాడు.
3. ఈ వార ఫలించడంలో వెనుతిరిగిన ఇబ్బంది.
6. మొదటి మొఘల్ చక్రవర్తి పుట్టినిక్కితే మస్యభారం!
8. గ్రహణం వదలిపెట్టడం ఆట ముందుంటే సెలవు.
10. మజా గుర్తించడంలో ఆలస్యం.
11. ఈ లత పేరు తిరోగమించిన విషయం.
13. ఇది నిజంగా కల!
14. ఖనిజాలు ప్రారంభంలో ఉంటే తోట.
15. వరాలందు మొదలే బోల్తా కొట్టిన పడవ.
17. జాబాలి తలక్రిందై చివరను వాయించేది.
18. తలతిరుగుడు పోకుతుంది.
20. వారియొక్క నీయొక్క రకరకాలు.
22. పాచికల మొదట అశుభం.
24. మొదట వంతితి చెప్పకొనే వేద పాఠం.
26. మిథ్యామార్గం వ్యాఘ్రములు లేని గిస్తే గర్భశత్రువులు.
28. ఆకారంగల వాంఛ.
29. అపవాదును మునవలు మధ్యలో ఉంపు.
31. వింత పటము.
32. అవుర! భల్లాజాక్షిలో వ్యవహార నామవాచకం గుప్తంగా ఉంది.
33. విత్తనము మధ్యన పోతే ధనము!

### నిలువు

1. వలవల కాగే చాటు ప్రదేశం.
2. రెండు కొమ్ములున్న నువ్వు ఒక్క కొమ్ముతోనే ఉండాలంటే ఎలా పిలవాలి?
4. చిరవికాసంలో దినమణి.
5. వాడు మొదలెత్తే సంప్రదాయం.
6. రమ్యను చక్రవర్తి చివరనుంచే విపణి వీధి.
7. వినోబా ధర్మోపదేశంలో నొప్పి!
9. అనవిరుంకం పుల్లకత్రువా!
11. తలలేని యజమాని.
12. అవివాహితంలోని అభావం పోగా మినహా.
14. కురుక్షేత్ర కారాగారం.
16. మరులుకొని చిలక తలకిందు లవుతుంది.
19. పడమటిసందు అందంగా ఉన్నది.
21. వింటికాడు అడది.
22. మురిపాలు చివర కొంతభాగం.
23. సంస్కృతంలో 14 నిలువు.
25. అతను పురితీతలో దేహం మస్య తేల్లాడుతుంది.
27. ఇరవై మణుగులు జనించి ఒకప్పుడు మునుగవచ్చు.
28. ఆత్రుత.
30. మార్యతంకము రచించుటందు దాని మూలపుటమ్మ.
31. ఇంతే సంగతులు తరవాత మొదలయ్యే నక్షత్రం?

★

## 13-వ నుడికట్టుకు జవాబులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1ఆ | దో | 2ని | | | 3సం | భా | ష | 4న |
| సు | | 5హా | ట | ము | గ | | | ష్ట |
| ప | | ర | | | 6ర | త | 7న | ము |
| 8త్రి | 9కో | ణ | ము | | ము | | ర | |
| | దం | | | | | | బ | |
| | డ | | 10అ | | 11పూ | 12మా | లి | 13క |
| 14పా | ము | కో | ర | | | గో | | ల |
| దు | | | 15చే | దు | మా | త్ర | | హా |
| 16క | ను | దో | యి | | | 17ము | దు | రు |

## విధినిర్ణయం

(14-వ పేజీ తరువాయి)

"అలాగే......ఇందిరా ఈసారి మీరు మా ఇంటి కొచ్చేసరికి బాగా లావుకావాలి ఏం?" రమ నవ్వింది.

ఇందిర నవ్వుతూ 'ఊఁ' అంది.

ఏదో జ్ఞాపకం వచ్చినవాడిలా "ఆ మధ్య నువ్వు కథలూ అవీ రాస్తుండేదానివి కాదూ?"

"ఊఁ" రమ తలవూపింది.

"మానేశా వెందుకని?"

"ఊరికే నే"

"మళ్ళీ రాస్తుండరాదూ అక్కయ్యా!" ఇందిర మెల్లిగా రమచేతిని తాకుతూ అంది.

"నిజంగా నే వ్రాసేరచనలు బాగుంటాయా...?"

ఎవర్ని వుద్దేశించి ఆమాటలందో గ్రహించ

"నే చాలాచదివాను...ఎంతో బావుంటాయి...మళ్ళీ రాస్తుండరాదూ?" మధు కళ్ళల్లోని ప్రార్థనభావాన్ని గమనించి రమహృదయంలో ఎక్కడో దాగివున్న ఉద్రేకం కట్టలు తెంచుకుంది.

"రాస్తాను ... కథలు రాస్తాను ... మనసులోని ప్రతి అణువులోని ఆవేదనా నా కథల్లో కురిపిస్తాను...ప్రతి రక్తబిందువులోని ఆక్రందనా కలంలో నింపుతాను...!" ఇందిర నివ్వెరపోతూ చేతులు తీసుకుంది. రైలు కదిలిపోయింది.

ఆరాత్రి మొట్టమొదటిసారిగా ఇందిరను దగ్గరకు తీసుకుంటూ మధు అన్నాడు: "నీ మనస్సును అర్థంచేసుకోలేక నిన్ను బాధపెట్టాను ఇందిరా! నన్ను క్షమించవూ!"

ఆ ఆదరణకు ఉప్పొంగిపోతూ, హృదయావేగాన్ని ఆనందాశ్రువుల రూపంలో అతని హృదయంమీద కురిపించేసింది ఇందిర.

మీదట ప్రేమనుకూడాచవిచూస్తావిందిరా!"

అనురాగ పూరితాలైన ఆ చల్లటి మాటలతో, అనుతప్త హృదయభారాన్ని దింపి వేసుకుని మృదుకంఠస్వరంతో అంది ఇందిర: "కారణంలేకుండా ఆవేశపడి ఉద్రిక్తతం చెందేవ్యక్తి ఒక్కరమ అక్కయ్యే ననుకున్నాను...కానీ మీరుకూడా...!"

నవ్వుతూన్న ఆ అమాయికపు ముఖంవేపు చూస్తూ 'తాత్కాలికోద్రేకం కాదు ఇందిరా భగవంతునిమీద ప్రమా..."

మృదువుగా అతనినోటిని తన చేతి వ్రేళ్ళతోమూస్తూ అల్లాగే హృదయంమీద వాలిపోయిందామె.

★

**పిచ్చికగూళ్ళ జవాబులు:**
బందము, అతుకు; విలయము, నిషాదము; ప్రాయము, స్వాంతము; వెల, కలిత; వధువు, మలపు: